USHARAMA NSS unit conducted Plantation Drive under the aegis of A tree in the name of Mother- The campaign started by the government which aims to plant trees in the name of mothers and ensure their care until they mature. This not only serves as a tribute to the nurturing role of mothers but also contributes to environmental conservation

In this activity 125 fruit saplings were planted in College and Pottipadu village, Krishna District. In this Plantation drive, students were actively participated and also took rally and pledge on Plantation in future.











ABN ఆంధ్రజ్యోతి

# అమ్మపేరుతో ఒక మొక్క-పర్యావరణానికి రక్ష



ఉంగుటూరు, ఆగస్టు 14 : అమ్మపేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి దానిని సంరక్షిస్తే అది వృక్షమై భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీడను అందించడంతోపాటు పర్యావరణాన్ని రక్షిస్తుందని తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఏక్ పేడ్ మా కే నామ్ మెగా క్యాంపెయిన్ నిర్వహించారు.



# ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

**ప్రజాశక్తి–ఉంగుటూరు :** "ఎక్ పేడ్ మానే నామ్ " అంటే అమ్మ పేరుతో ఒక మొక్క అర్థం అని, ఆ పేరుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివిఎస్‌కెవి ప్రసాద్ అన్నారు. బుధవారం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం వారి ఆధ్వర్యంలో ఘనంగా 'ఎక్ పేడ్ మానే నామ్' అనే నినాదంతో మెగా క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటాలని విద్యార్థులకు సూచించారు. దీనివల్ల పర్యావరణ పరిరక్షణ, కాలుష్యం నియంత్రణ కల్మషం లేని ఆక్సిజన్ అందరికీ అందించడం మే కాకుండా మంచి ఆరోగ్య కరమైన ఫలాలను అందించవచ్చు అని అన్నారు. అనంతరం విద్యార్థులు కళాశాల ఆవరణలో, పొట్టి పాడు గ్రామంలో 125 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బి శ్రీహరిబాబు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు

epaper.eenadu.net

# మొక్కలు నాటిన విద్యార్థులు

**తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే:** ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం 'ఏక్ పేడ్ మాకే నామ్' మెగా క్యాంపెయిన్ నిర్వహించారు. చైర్మన్ సుంకర రాంబ్రహ్మం.. విద్యార్థులు, అధ్యాపకులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

Date : 15/08/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 05

సాక్షి

# మొక్కలు నాటిన విద్యార్థులు

**ఉంగుటూరు:** ఉషారామ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మాకే నామ్ మెగా క్యాంపెయిన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లి పేరుతో ఒక మొక్కను నాటాలని సూచించారు. దీంతో కళాశాల విద్యార్థులు పొట్టిపాడు గ్రామంలో ప్రతి ఇంటి ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలను తల్లి పేరుతో నాటారు. మొక్కలను సంరక్షించుకోవాలని కోరారు. కళాశాల చైర్మన్ రాంబ్రహ్మం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీహరిబాబు పాల్గొన్నారు.

15/08/2024 | Vijayawada(Penamaluru) | Page : 3

Source : https://epaper.sakshi.com/

# అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి:ప్రిన్సిపాల్ డా ప్రసాద్

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో 125 పండ్ల మొక్కలను నాటిన 'ఉషారామ 'విద్యార్థులు





**ఉంగుటూరు, ఉదయతార, :** ప్రతి ఒక్క విద్యార్థి అమ్మ పేరు తో ఒక మొక్కను నాటాలని ఉషారామ ప్రిన్సిపాల్ డాక్టర్ జి వి కె ఎస్ వి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో "ఏక్ పేడ్ మాకే నామ్" నినాదంతో బుధవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ అమ్మ పేరుతో ఒక మొక్క నాటలంటూ విద్యార్థులకు సూచించారు.

విద్యార్థులందరూ తల్లితో పాటు లేదా తల్లి పేరుతో ఒక మొక్కను నాటీ పర్యావరణను పరిరక్షించుకోవాలని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాల ఆవరణలో మరియు పొట్టిపాడు గ్రామంలో 125 మొక్కలను నాటారు. మామిడి, జామ ,ద్రాక్ష ,ఆరంజ్ ,సపోటా, సీతాఫలం వివిధ పండ్ల జాతి మొక్కలను పొట్టిపాడు గ్రామంలో విద్యార్థులు ప్రతి ఇంటికి వెళ్లి, వారి యొక్క ఆవరణలో మొక్కలను నాటి, వాటి రక్షించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ సుంకర రాంబ్రహ్మం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వి శ్రీ హరిబాబు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.